నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
బుధవారం | ఆగస్టు 14, 2024 | www.navatelangana.com

1వ, 2వ గనుల ఉత్తమ ఉద్యోగులు వీరే...

నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా కాసిపేట 1, కాసిపేట 2 ఇంక్లైన్ గనులకు సంబంధించి నలుగురిని ఎంపిక చేసినట్టు మందమర్రి పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏరియా నుంచి ఉత్తమ కార్మికులను ఎంపిక చేయగా దానిలో కాసిపేట 1వ గని నుంచి ఇద్దరు, కాసిపేట 2 ఇంక్లైన్ గని నుంచి ఇద్దరు కార్మికులు ఎంపికయ్యారు. కాసిపేట 1వ గని నుంచి హేమర్ మ్యాన్ మంద సమ్మయ్య, కోల్ కట్టర్ సీహెచ్ రాజు, కాసిపేట 2 ఇంక్లైన్ గని నుంచి జనరల్ మజ్దూర్ గోలెం శ్రీనివాస్, ట్రామర్ గంగారపు వేణుగోపాల్ ఎంపికయ్యారు. వీరిని జీఎం ఆగస్టు 15న సన్మానించనున్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థలో పనిచేసేందుకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆదిలాబాద్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ మాధ్యమాల్లో మొత్తం 16 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు పూర్తి బయోడేటా, ఫొటోతో పాటు విద్యార్హతకు సంబంధించిన జిరాక్స్ కాపీలను జతపరిచి విద్యా శిక్షణ సంస్థ కార్యాలయంలో ఈ నెల 14 నుండి 21 లోగా సంప్రదించాలని సూచించారు. తెలుగు మాధ్యమం కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం బోధించగలగాలని సూచించారు. డెమో ఆధారంగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

వసతిపై నజర్..!

- అక్రమాలకు అడ్డాగా మారుతున్న వసతిగృహాలు
- తాజాగా ఏసీబీ ఆకస్మిక దాడులతో కలకలం
- వేమనపల్లి ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు
- పిల్లల హాజరులో వ్యత్యాసం ఉందని నిర్ధారణ
- మిగతా వాటిలోనూ తనిఖీలకు వ్యూహరచన

పేద విద్యార్థులు చదువుకునే వసతిగృహాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. వాటిలో సౌకర్యాలపై ఆరా తీసే పనిలో నిమగ్నమైంది. తాజాగా వసతి గృహాల్లో జరుగుతున్న అక్రమాలపై అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) దృష్టి సారించడం సర్వత్రా కలకలం రేపుతోంది. గతంలో ఎన్నడూలేని విధంగా వసతి గృహాల్లో సౌకర్యాలతో పాటు ఏమైనా అక్రమాలు చోటుచేసుకున్నాయనే అనే కోణంలో ఆరా తీయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని వసతిగృహాల్లో ఏకకాలంలో చేసిన ఈ దాడులు ఉమ్మడి జిల్లాలోనూ చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. వివిధ శాఖల బృందంతో వచ్చిన ఏసీబీ అధికారులు మంచిర్యాల జిల్లా వేమనపల్లి ఆశ్రమ పాఠశాల వసతిగృహంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. వసతిగృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు స్టాక్ రిజిస్టర్, పరిసరాలు, విద్యార్థుల హాజరు తదితర వాటిని పరిశీలించింది. తాజాగా వేమనపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో విద్యార్థుల హాజరుశాతంలో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని మిగతా వసతిగృహాల్లోనూ ఇదే తరహా దాడులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



వేమనపల్లి మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, వేమనపల్లి

పేద విద్యార్థులు ఉన్నత చదువుల నిమిత్తం ప్రభుత్వం వసతిగృహాలను ఏర్పాటు చేసింది. ఉన్న ప్రాంతంలో ఉన్నత చదువులు చదివేందుకు బడులు, కళాశాలలు లేకపోవడం..మండల, పట్టణ కేంద్రాల్లో మాత్రమే ఉండటంతో అక్కడికి వెళ్లి చదువుకుంటున్నారు. ఉన్న ఊరి నుంచి రోజూ ఆయా ప్రాంతాలకు రాకపోకలు సాగించడం కష్టంగా మారుతుండటంతో అనేక మంది ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు వసతిగృహాల్లో ఉంటూ పాఠశాల, కళాశాల విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి ప్రభుత్వం మెస్‌ఛార్జీలతో పాటు కాస్మోటిక్ చార్జీలను కూడా చెల్లిస్తోంది. విద్యార్థులకు రోజువారీగా పెట్టే భోజనం కూడా మెనూ ప్రకారం పెట్టాలని సూచించింది. రోజువారీగా కోడిగుడ్లు అందించడంతో పాటు మూడు పూటల భోజనం, పల్లిపట్టీలు, రాగిమాల్ట్, పాలు, ఉడికించిన శనగలతో పాటు కటింగ్ చార్జీలు, బట్టలు, పెట్టె, తదితర వస్తువులు కూడా అందించాల్సి ఉంటుంది. వారంలో రెండు చికెన్, మటన్ కూడా పెట్టాల్సి ఉంటుంది. కానీ చాలా వసతిగృహాల్లో మెనూ అమలు కావడం లేదని.. అధికారులు సైతం వీటిని పర్యవేక్షించడం లేదని అనేక ఆరోపణలు ఉన్నాయి. గురుకులాలు అధికంగా రావడంతో అందరి దృష్టి వాటిపైనే పడింది. దీంతో ఆయా శాఖల ఉన్నతాధికారులు సైతం వసతిగృహాలను పర్యవేక్షిస్తున్న సందర్భాలు కనిపించడం లేదనే విమర్శలున్నాయి. కొందరు వసతిగృహ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ఏసీబీ తనిఖీలతో కలకలం..!

రాష్ట్రంలోని వసతిగృహాల్లో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొనడంతో రాష్ట్ర ప్రభుత్వం వీటిపై దృష్టి సారించింది. ఇటీవల ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన ప్రభుత్వం వీటిలో అక్రమాలు నిరోధించాలని భావించింది. ముఖ్యంగా చాలా వసతిగృహాల్లో విద్యార్థులు లేకపోయినా ఉన్నట్టు హాజరు పట్టికలో చూపించి ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన ప్రయోజనాలను అధికారులే స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటితో పాటు సౌకర్యాలు కూడా లోపించడం.. శుభ్రత పాటించకపోవడం, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోలేకపోవడం వంటివి జరుగుతున్నాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో వసతిగృహ అధికారులే అన్ని తామై వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. తాజాగా ఏసీబీ అధికారులు సానిటరీ, ఫుడ్‌సేఫ్టీ, తూనికలు, కొలతలు, ఆరోగ్యం, ఆడిట్ శాఖ అధికారులను వెంట పెట్టుకొని వసతిగృహాలను సందర్శిస్తున్నారు. లోపాలు ఎక్కడ ఉన్నాయో ముందస్తుగానే తెలుసుకొని ఆకస్మికంగా తనిఖీలు చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే వేమనపల్లిలో తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. తాజాగా వారి పరిశీలనలో విద్యార్థుల హాజరులో వ్యత్యాసంతో పాటు పలు లోపాలు ఉన్నట్లు గుర్తించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇలా మిగితా చోట్ల కూడా ఇలాంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మిగితా వసతిగృహాల్లోనూ తనిఖీలు ముమ్మరం కానున్నాయని ప్రచారం జరుగుతోంది.

మెగా కృష్ణారెడ్డిపై చర్య తీసుకోవాలి

- సుంకిశాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా

కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో కలిసి నల్గొండ జిల్లాలోని సుంకి శాల ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు తాగునీరు అందించడం కోసం ఏర్పాటవుతున్న ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ దశలోనే కూలిపోయిందన్నారు. సోషల్ మీడియాలో కూలిపోతున్న దృశ్యాలు వైరల్ అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోపిడీకి పాల్పడుతున్న మెగా కృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, కాంట్రాక్ట్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముధోల్ నియోజకవర్గంలో ఆయన చేపట్టిన పనులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 ప్రాజెక్టులను కాంట్రాక్ట్ తీసుకొని అన్ని పనులను అర్థాంతరంగా నిలిపేస్తూ ప్రభుత్వానికి కుచ్చు టోపీ పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలాగే మెగా కంపెనీకి కొమ్ముకాస్తోందన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

- ఆదిలాబాద్ చేరుకున్న రాజీవ్ జ్యోతి యాత్ర



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఐటీ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశ అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన రాజీవ్‌గాంధీని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని, వారి సేవలు, త్యాగాలు మరువలేనివని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. నార్త్ చెన్నయ్ ఈస్ట్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్, చెన్నయ్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శ్యాముల్ దిరవైయం సారథ్యంలో చేపట్టిన రాజీవ్‌గాంధీ జ్యోతి యాత్ర మంగళవారం ఆదిలాబాద్‌కు చేరుకుంది. కంది శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి యాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. ప్రజాసేవా భవన్ క్యాంపు కార్యాలయానికి వారిని సాదరంగా ఆహ్వానించారు. యాత్రకు సంబంధించిన వివరాలను బృందం సభ్యులు శ్రీనివాసరెడ్డికి వివరించి ఆయనకు జ్యోతిని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి యాత్రను ఉద్దేశించి మాట్లాడారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాజీవ్‌గాంధీ కుటుంబమని, వారి త్యాగాల పునాదుల మీదనే దేశాన్ని నిర్మించారని తెలిపారు. వారు ఏనాడూ తమ స్వార్థం చూసుకోలేదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. ఐటీ రంగ పితామహుడిగా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు.

ఉచిత గుండె పరీక్ష వైద్య శిబిరానికి స్పందన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లోని డైస్ కేంద్రంలో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు ఉచిత గుండె పరీక్ష వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరానికి పట్టణంతో పాటు పరిసరాల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో గుండె సంబంధిత వ్యాధి పిల్లలను తీసుకొచ్చారు. పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ సుదీప్‌వర్మ పిల్లలను పరీక్షించారు. టూడీ ఈకో ద్వారా పరీక్షించి పలువురిని హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. ప్రతి వెయ్యి మందిలో 8 నుంచి పది మంది పిల్లలు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని డాక్టర్ సుదీప్ వర్మ అన్నారు. పేద వారికి ఉచితంగా గుండె సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందించడానికి కలెక్టర్, వైద్య ఆరోగ్య, డైస్ కేంద్రం ద్వారా శిబిరాన్ని నిర్వహించడం సంతోషమన్నారు. బాధితులు శిబిరానికి వచ్చి వైద్య సేవలు పొందాలని కోరారు. కార్యక్రమంలో రిమ్స్ ఆర్ఎంఓ డాక్టర్ చందు, డైస్ కేంద్రం ఇన్‌చార్జి మేనేజర్ రాధిక, ఫిజియో వైద్యులు నాగార్జున్, ఆడియోలజిస్ట్ శ్రీనివాస్, అప్తల్మాలజిస్ట్ సన, ఆధిత్య, ప్రవీణ్, ఉమకాంత్, ప్రశాంత్ ఉన్నారు.

జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

నస్పూర్ : మంచిర్యాలకు చెందిన రాచకొండ సత్యనారాయణరావు జయంతి సందర్భంగా మహిళా తరంగిణి మహిళలు మంగళవారం ఊరు నస్పూర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో 129 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్ను లు అందించారు. అనంతరం మంచిర్యాలలోని రెడ్‌క్రాస్ సొసైటీలో ఉండే వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహిళ తరంగిణి సభ్యులు రాచకొండ మంజుల, లత, నాగమణి, జోత్స్న, చంద్రదత్ పాల్గొన్నారు.

ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అతిక్ బేగం

ఆదిలాబాద్‌టౌన్ : ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ అతిక్ బేగం నియమితులయ్యారు. ఇది వరకు ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డా. జలగం అనిత ఇచ్చోడ కళాశాలకు బదిలీ అయ్యారు. నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన అతిక్ బేగంను కళాశాల బృందం కలిసి పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

గ్రామ పంచాయతీల ఆకస్మిక తనిఖీ

కాసిపేట : మండలంలోని ముత్యంపల్లి, కాసిపేపట, కోమటిచేను గ్రామ పంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, సెగ్రిగేషన్ కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించారు. రోజు వారీగా పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండి ఎంపీడబ్ల్యూ వర్కర్స్ పారిశు ధ్య పనులు చేయించాలని, నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షేక్ సప్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

- బాలికల హాస్టల్, ప్రభుత్వాసుపత్రి తనిఖీ
- మండల టాపర్లకు సన్మానం



నవతెలంగాణ-ఖానాపూర్

మండలంతో పాటు పట్టణంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ల్యాబ్‌లో ఉన్న మందులను, బాలింతలకు అందించే భోజనాన్ని పరిశీలించారు. నాసిరకం భోజనం ఎందుకు పెడుతున్నారని, మెనూ ప్రకారం భోజనాన్ని ఎందుకు అందించడం లేదని అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 10వ తరగతి మండల టాపర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. ప్రస్తుతం ప్రయివేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. అక్కడి నుండి జెకెనగర్‌లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల హాస్టల్, స్కూల్‌ను తనిఖీ చేశారు. అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు విద్యతో పాటు మంచి పౌష్టికాహారాన్ని అందజేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం కచ్చితంగా భోజనం పెట్టాలని పేర్కొన్నారు. అనంతరం సుర్జాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బిక్కి హనుమంతు శోభ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇంటికెళ్లి పరామర్శించారు.

అక్షరాస్యత ఉంటే ఆత్మవిశ్వాసంతో ముందుకు



నవతెలంగాణ-కాసిపేట

అక్షరాస్యత ద్వారానే ఆత్మవిశ్వాసంతో ముందు పోగలమని జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారావుపేట రైతు వేదికలో మల్కేపల్లి గ్రామంలోని ఐకేపీ హాల్‌లో వయోజన విద్యాశాఖ, సఖి లయన్స్ మంచిర్యాల సౌజన్యంతో నిరక్షరాస్యులైన వయోజనులకు వంద రోజులలో వంద శాతం అక్షరాస్యులను చేయడం, ఉచిత కుట్టు శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి డీపీఓ వెంకటేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుట్టు శిక్షణ ద్వారా స్వయ ఉపాధిని పొంది ఆర్థికంగా అభివృద్ధి జరుగుతుందని, కుటుంబాన్ని మెరుగుపరచుకోగలరని తెలిపారు. ప్రస్తుతం కుట్టు శిక్షణ సమాజంలో మెరుగైన ఉపాధిని, ఆర్థిక అభివృద్ధిని పెంపొందిస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నేటి ఆధునిక విధానానికి అనుగుణంగా మెళకువలు నేర్చుకొని సమాజంలో అభివృద్ధి పొందాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యంగా ఉండి చదువు, స్వయం ఉపాధి కొరకు కుట్టు శిక్షణ నేర్చుకోవాలని పేర్కొన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి వారిని అక్షరాస్యులు చేయడమేగాక స్వయం ఉపాధి పెంచడానికి కుట్టు శిక్షణ ఏర్పాటుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్న సఖి లయన్స్ మంచిర్యాల, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్‌ను, వాలంటీర్లను అభినందించారు. పాఠశాలలో తమ విధులు నిర్వర్తిస్తూ తీరిక వేళలో వయోజన విద్యకు సహకరిస్తూ సంపూర్ణ అక్షరాస్యతలో భాగస్వాములు అవుతున్న జిల్లా డీఆర్పీలను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి ఎ.పురుషోత్తం నాయక్, సఖి లయన్స్ అధ్యక్షులు, డీఆర్పీ బండ శాంకరి, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ డీఆర్పీ రెడ్డిమల్ల ప్రకాశం, డీఆర్పి పోకల వెంకటేశ్వర్లు, డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ సప్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు అన్నపూర్ణ, జగదీష్, కోఆర్డినేటర్స్ గుండా సంధ్య, ధనలక్ష్మి పాల్గొన్నారు.

బీసీలు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా సాగాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బీసీలు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా సాగాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ అధికారులు దరఖాస్తు చేసుకునే విధానంతో పాటు బ్యాంకు సేవల గురించి తెలియజేశారు. దీనికి ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. బీసీల అభ్యున్నతికి అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. బీసీ బిడ్డను గెలిపించి అసెంబ్లీకి పంపడంతోనే ఇది సాధ్యమైందన్నారు. కూర్చోడానికి కాకుండా రాజ్యాధికారం సాధించేలా కుర్చీలను అడిగేలా బీసీలు ఎదగాలన్నారు. బీసీలు ఆర్థికంగా స్థిరపడాలంటే బ్యాంకులు జమిన్, సిబిల్, సీఏలు ఉంటేనే రుణాలు ఇస్తున్నాయన్నారు. ఈ పరిస్థితి రాకుండా కేంద్ర ప్రభుత్వం, పీఎం నరేంద్ర మోడీ విశ్వకర్మలకు ఎలాంటి జమీన్ లేకుండా రుణాలను అందించేలా పీఎం విశ్వకర్మ యోజనను తీసుకొచ్చారని పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్న తరువాత ఎన్నికల రావడంతో ఆలస్యమైందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి లబ్దిదారుడికి విశ్వకర్మ యోజన కింద రుణాలు మంజూరు చేసేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యదర్శి ఆధినాథ్, పీఎం విశ్వకర్మ సీఎస్‌సీ స్టేట్ హెడ్ రాజేందర్, సోషల్ మెంబర్ శ్రీనివాస్, ఎస్బీఐ కరస్పాండెంట్ అంబాజీ, బీసీ సంఘం, బీజేపీ నాయకులు మోహన్‌బాబు, ఎన్నావార్ రాజు, ధోని జ్యోతి పాల్గొన్నారు.

మాటలు కాదు.. చేతల సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రేవంత్‌రెడ్డి మాటల సీఎం కాదని..చేతల ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రజాసేవ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కంది మాట్లాడుతూ ఎన్నడూలేని విధంగా తెలంగాణకు భారీగా విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చారని, అది ఆయన సర్కార్‌కే సాధ్యమైందని కొనియాడారు. అమెరికా, సౌత్ కొరియా పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన ఆయనకు ఆదిలాబాద్ నియోజకవర్గం తరపున సాదర స్వాగతం పలుకుతున్నట్టు తెలియజేశారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల వ్యవధిలోనే 19 కంపెనీలతో ఒప్పందం చేసుకుని, దాదాపు రూ.73వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం ఆషామాషీ విషయం కాదని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల ఆదరాభిమానులు చూరగొన్నారని, వారికి మరింత చేరువయ్యారని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్‌రెడ్డి, బేల మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సంజయ్ గుండావార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ వాంఖడే, కౌన్సిలర్లు దర్శనాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

మామిడి తోటల్లో కొమ్మ కత్తిరింపులు చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రస్తుతం ముదురు మామిడి తోటల్లో కత్తిరింపులు చేయటానికి అనువైన సమయమని, అలా చేయటం వల్ల పంట దిగుబడులు పెరుగుతాయని ఐటీడీఏ హార్టికల్చర్ అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు. మంగళవారం ఐటీడీఏ ఉద్యాన నర్సరీ శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు శిక్షణా కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కత్తిరింపుల వల్ల ప్రతి సంవత్సరం నిలకడగా కాపు కాస్తుందని, చెట్టుకు గాలి, వెలుతురు బాగా సోకి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. తోటలో అంతర కృషి పనులు చేయటానికి అనువుగా ఉంటుందన్నారు. నాణ్యమైన పండ్ల ఉత్పాదకత పెరుగుతుందని, చీడ పీడల బెడద తగ్గుతుందని పేర్కొన్నారు. కొమ్మలు కోశాక నెల రోజులు చెట్లకు విశ్రాంతి నివ్వాలన్నారు. తర్వాత కొమ్మల కత్తిరింపు ప్రారంభించి ఆగస్టు లోపు కత్తిరింపులు పూర్తి చేయాలని తెలిపారు. అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలు, తెగులు సోకి ఎండిన కొమ్మలు పూర్తిగా కత్తిరించి తొలగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారిణి అర్షిత, యన్‌జిఓల ప్రతినిధులు సాక్రుబాయి, తిరుమలేష్, న్యాను, పలువురు రైతులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో వృద్ధురాలి బలవన్మరణం

హాజీపూర్ : దొనబండ గ్రామానికి చెందిన రాగుల విమలమ్మ(85) బలవన్మరణానికి పాల్పడింది. ఎస్సై గోపతి సురేశ్ వివరాల ప్రకారం..రాగుల విమలమ్మకు రెండు సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చింది. అనారోగ్యంతో పాటు వృద్ధాప్యం కారణంగా ఇటీవల కళ్లు కూడా సరిగా కనిపించకపోవడంతో ఎటూ వెళ్లకుండా ఇంట్లోనే ఒంటరిగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంటి వెనకాల పెరటి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద అల్లుడు పొలాస గురుచరణం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలలో క్యాబినెట్ ఎన్నికలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించారు. మంగళవారం హెడ్ బాయ్, డిప్యూటి హెడ్ బాయ్ కోసం ఎన్నికలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ ఎన్నికలను తలపించేలా వాతావరణాన్ని పాఠశాల యాజమన్యం కల్పించింది. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నికలను నిర్వహించడం జరిగిందని జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, శ్రీకర్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, హరీశ్, అన్వేష్‌రెడ్డి, హర్పాల్ సింగ్, రాఖీ, సుమయ పాల్గొన్నారు.



వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తలమడుగు

జిల్లా కేంద్రానికి చెందిన కొంకటి సృజన శ్రావణ్ దంపతుల కూతురైన ఇతిక్ష జన్మదిన వేడుకలను మంగళవారం లింగి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం తన కూతురు పుట్టిన రోజును వృద్ధుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో సురేష్, ప్రశాంత్, అఖిల్ యాదవ్, విశాల్, కుటుంబ సభ్యులు వృద్ధులు పాల్గొన్నారు.



నిలిచిన ఆస్పత్రి భవన నిర్మాణ పనులు చేపట్టాలి



నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలో నిలిచిన ఆస్పత్రి భవన నిర్మాణ పనుల వెంటనే చేపట్టాలని, నిర్మల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ అధ్యక్షులు గైని సాయి మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం ముధోల్‌లో నిలిచిన ఆస్పత్రి భవన నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం హయంలో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ రెండు సంవత్సరాలు అవుతున్న ఎటువంటి పురోగతి లేదని అన్నారు. పిల్లర్ల దశలో ఆగి పిచ్చి మొక్కలతో నిండిపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి, నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సాయన్న, లక్ష్మణ్, రాజు, తారచంద్ పాల్గొన్నారు.

వాగులు దాటారు.. వైద్యమందించారు..

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని బాబేఝరి గ్రామపంచాయతీ పరిధిలోని దానుగూడ, చిత్తగూడా, మాంజ్రీ గ్రామానికి రోడ్డు సరిగా లేకపోవడంతో మంగళవారం వైద్య సిబ్బంది మూడు కిలో మీటర్ల దూరం నడిచి ఒకరి సహాయంతో మరోకరు వాగు దాటి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో గ్రామస్తులకు జలుబు, జ్వరం, దగ్గు ఉన్న వారికి రక్త పరీక్షలు చేశారు. అనంతరం వారితో పాటు గర్భిణులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో హెచ్ఈఓ రాథోడ్ తులసిదాస్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, ఎంఎల్‌హెచ్‌పీ హిమబిందు, వైద్య సిబ్బంది మాన్యాబాయి, ఈశ్వరి, అంగన్‌వాడీ టీచర్, మలు, చంపాబాయి, ఆశా కార్యకర్తలు రూపాబాయి, ఎత్మాబాయి, కార్యదర్శి నరేందర్ ఉన్నారు.

వాహనాలకు ధృవపత్రాలు కలిగి ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వాహనాలకు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని మావల ఎస్సై వంగ విష్ణువర్ధన్ సూచించారు. మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పట్టణంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఇందులో భాగంగా దస్నాపూర్ వద్ద వాహనాల తనిఖీ డ్రైవ్ చేపట్టారు. హెల్మెట్, ధరించాలని, మైనర్లు వాహనాలు నడపవద్దని, లైసెన్స్ ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రతిభ కనబర్చిన సైన్స్ విద్యార్థులకు బహుమతులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. డ్రామా విభాగంలో ప్రథమ బహుమతి, రీల్ మేకింగ్ విభాగంలో ద్వితీయ, తృతీయ బహుమతి, రన్నింగ్ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జగ్‌రామ్ అంతర్వేది, సీనియర్ అధ్యాపకులు సంగీత అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశ్రాఫ్ అలీ, అధ్యాపకులు శ్రావణి, రాడపు సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయాలి



నవతెలంగాణ-ఖానాపూర్

మండలంలోని రంగంపేట, కొత్తగూడ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు లేవని, తాము దశాబ్దాలుగా నివసిస్తున్న ఇక్కడ ఇప్పటి వరకు అంగన్‌వాడీ కేంద్రం లేదని, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు గోపి నర్సయ్య ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కనీస సౌకర్యాలైన మంచినీరు, కరెంటు, డ్రైనేజీ, రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటవికి అనుకొని ఉండటంవల్ల అడవి జంతువులు, పందులు ఊర్లోకి వస్తున్నాయని తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. అలాగే ఇండ్లకు హక్కు పత్రాలు ఇవ్వకపోవడంతో ఊర్లో అభివృద్ధి కార్యక్రమాలు కూడా కుంటుపడ్డాయని, తక్షణమే హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఇందులో స్వామి, గుట్ల ప్రసాద్, గోగు శేఖర్, రేగుల గంగన్న, లావణ్య లింగాల శంకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహిళలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, దీనికి ప్రధాన కారణం మద్యం, మదకద్రావ్యాలేనని ప్రగతిశీల మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి అందే మంగ అన్నారు. మంగళవారం పీఓడబ్ల్యూ జిల్లా 7వ మహాసభలను యాదవ సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సంఘం జెండాను జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహిళల హక్కులతో పాటు వారిపై జరుగుతున్న దాడుల గురించి తెలియజేశారు. కార్యక్రమ ప్రారంభంలో అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి అంది మంగ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసిన మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. వీటిని అరికట్టాడానికి చట్టాలున్న వాటిని సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. మద్యం, డ్రగ్స్, గంజాయి వంటివి దాడులకు కారణమవుతున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన మహిళల పట్ల ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మద్యం నిషేదించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 2 వరకు హైదరాబాద్‌లో రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, మహిళాలు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకురాళ్లు గంగమ్మ, తారాబాయి, సుజాత, దీపాలక్ష్మీ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-పెంబి

మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు టేకం ధర్మారాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తొడసం శంభు నిర్మల్ జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడారు. 2006లో ఉపాధి హామీ చట్టం వచ్చిన ఉపాధి కూలీలకు కష్టాలే ఎదురవుతున్నాయని అన్నారు. ఎండాకాలంలో వలసలు పోకుండా గ్రామ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు పనిచేయాలని అన్నారు. వారం వారం డబ్బులు తీసుకోవాలని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫమయ్యాయని అన్నారు. ఉపాధి కూలీలు రోజు పని స్థలంలోనే సంతకాలు పెట్టి , ఫీల్డ్ అసిస్టెంట్లు పని స్థలంలోనే మొబైల్ ద్వారా ఫోటోపంపిన తదుపరి టెక్నీకల్ అసిస్టెంట్‌లు కొలతలు చేసి, ఎంబీలు రికార్డ్ చేసి రిపోర్ట్ పంపినా, డబ్బులు మాత్రం రావడం లేదని అన్నారు. ఒకొక గ్రూపుకు ఒక ఒక వారం డబ్బులు రెండో గ్రూప్‌కు మూడవ వారం ఇలా 5,6 వారాల డబ్బులు రావాలన్నారు. పెండింగ్ డబ్బులు రాకపోవడంతో పోస్ట్ ఆఫీస్ చుట్టూ, అధికారుల చుట్టూ బ్యాంకుల చుట్టూ ఉపాధి తిరుగుతున్నారని అన్నారు. పోస్ట్ ఆఫీస్ అకౌంట్ ఉన్న, బ్యాంక్ అకౌంట్ ఉన్న, జాబ్ కార్డులో పేరు ఉన్న డబ్బులు మాత్రం రావడం లేదన్నారు. ఉపాధి కూలీలు చాలా ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని, కూలీల పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఉపాధి కూలీలతో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెస్రం జంగు, పెంద్రం దురుగు, గంగయ్య పాల్గొన్నారు.



తంతోలి గ్రామంలో కలెక్టర్ పర్యటన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని తంతోలి గ్రామంలో మంగళవారం జిల్లాకలెక్టర్ రాజర్షిషా విస్తృతంగా పర్యటించారు. ముందుగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, చౌకధరల దుకాణాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ ఉన్న బియ్యం బస్తాలను ఎన్ని ఉన్నాయి, స్టాక్ వివరాలను, బియ్యం నాణ్యతను రేషన్ డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. షాప్‌ను పరిశుభ్రంగా ఉంచాలని ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం లేకుండా శుభ్రత పాటించాలని ఆదేశించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఋణం పొంది కిరణా షాప్ ద్వారా ఉపాధి పొందుతున్న మహిళను వ్యాపారం ఎలా నడుస్తుందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, కమ్యూనిటీ సోఫ్ కిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, తనిఖీ రిజిష్టర్ మెయింటెన్ చేయాలని, ఎంతమంది విద్యార్థులకు వంట చేస్తున్నారు. మెనూ ప్రకారం అందిస్తున్నారా, ఒక విద్యార్థికి అందించాల్సిన గ్రాముల ప్రకారం వంట చేయాలని, ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డిని ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠాలను చదివించారు. విద్యార్థులకు కోడిగుడ్లు ఎన్ని రోజులు ఇస్తున్నారని ఆరా తీయగా వారంలో మూడు రోజులు ఇస్తున్నామని తెలిపారు. మధ్యహ్నం భోజనం, పారిశుధ్య పనుల తీరును పరిశీలించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నాగభూషణం, తహసీల్ధార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సదర్మాట్ ఆయకట్టుకు నీరు విడుదల



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

సదర్మాట్ ఆయకట్టుకు మంగళవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సాగునీరు విడుదల చేశారు. ఆనవాయితీ ప్రకారం మొదట ఆయన ఆనకట్ట వద్ద ఉన్న మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. తొలకరి వర్షాలకు ఈ సారి సదర్మాట్ ఆనకట్టలో ఆశించిన మేర నీరు చేరింది. రైతులు సకాలంలో పంటలు వేసుకోవాలని అధికారులు పదిరోజుల కింద నీరు విడుదల చేశారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా తిరిగి ఎమ్మెల్యే అధికారికంగా నీరు విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఖరీఫ్ పంట కాలం సమయంలో రైతులకు సాగునీటి పరంగా ఏదైనా సమస్య ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్, తోట సత్యం, కదార్ల గంగనర్సయ్య, జంగిలి శంకర్, జహీర్, హమానుల్లాఖాన్, మడిగెల గంగాధర్, నీటిపారుదల శాఖ ఈఈ లక్ష్మీ, జేఈలు ఉదయ్, వీరన్న, నవీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా టి.ప్రతాప్ సింగ్

నవతెలంగాణ-ఉట్నూర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా టి.ప్రతాప్‌సింగ్ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఉట్నూర్‌కి వచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ సీనియర్ అధ్యాపకుడిగా పని చేశారు. ఆయన ప్రిన్సిపాల్‌గా నియమించడంపై కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



దళారులను ఆశ్రయించొద్దు

నవతెలంగాణ-నార్నూర్

క్రాప్‌లోన్ రెన్యూవల్, ప్రభుత్వం విడుదల చేస్తున్న రైతుల రుణమాఫీ విషయంలో రైతు ఖాతా దారుడు బ్యాంక్ అధికారులను తప్ప దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తాడిహత్నూర్ బ్రాంచ్ టీజీబీ బ్యాంక్ మేనేజర్ ఆంబోతు శ్రీనివాస్ సూచించారు. కొన్ని పత్రికల్లో వచ్చిన అవాస్తవం సందర్భంగా మంగళవారం బ్యాంక్‌లో వివిధ గ్రామాల గిరిజన ఆదివాసీ నాయకులతో గ్రామ మాజీ సర్పంచులతో రైతు ఖాతాదారులతో కలిసి దళారి వ్యవస్థపై ఆరా తీశారు. బ్యాంక్ ఖాతా కలిగిన రైతును దళారులు మోసగిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బ్యాంక్‌కు సంబంధించిన రైతు రుణమాఫీ, రైతుబీమా, క్రాప్‌లోన్, రెన్యూవల్ విషయంలో రైతులు నేరుగా బ్యాంక్ అధికారులతో కలవాలని కోరారు. ఇప్పటివరకు అయితే బ్యాంకులో దళారుల వ్యవస్థ విషయం కొన్నసాగలేదన్నారు. ఇలాంటి విషయంలో ప్రత్యేక నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా సార్మెడీ దుర్గు పటేల్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు నాయకులు యుర్వేత రూపదేవ్, మడావి రూపదేవ్, కుమ్ర న్యానేశ్వర్, మధుకర్ రాథోడ్, జాదవ్ పరమేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బ్యాంక్ సిబ్బంది సునీల్, గణపతి, గంగూలీ, సీఎస్పీ నిర్వాహకులు ఫడ్ రవీందర్, సీసీ సంతోష్, వీఓఏ విజయ పాల్ ఉన్నారు.

ఆర్టీసీ కార్గో ఏజెంట్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టీసీ కార్గోలో కమీషన్ మీద ఏజెంట్లను నియమించుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీపాల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెక్యూరిటీ డిపాజిట్ల కింద గ్రామ, మండల స్థాయిలో రూ.1000, జిల్లాస్థాయిలో రూ.5000 డిపాజిట్ చేయాలన్నారు. అదేవిధంగా రాఖీ పండగ సందర్భంగా తమ కుటుంబ సభ్యులకు రాఖీలు, స్వీట్లు పంపించడానికి కార్గో సేవలను అందుబాటులోకి ఉంచినట్లు పేర్కొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 85లో గుట్టను తవ్వి మొరం తరలించి అక్రమానికి పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ రాజలింగం హెచ్చరించారు. మంగళవారం భూమిలో కార్యాలయ సిబ్బందితో బోర్డును అమర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమినీ ఎవరైనా ఆక్రమించిన శిక్షకు అర్హులని తెలిపారు. రాత్రి పగలు మొరం తవ్వి తరలిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు.

కొల్హారిలో వైద్య శిబిరం



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని కొల్హారి గ్రామంలో మంగళవారం డాక్టర్ భీంరావ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అక్కడి రోగులకు వైద్యం అందించారు. వర్షాలు కురుస్తున్నందున జనాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇండ్లలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ప్రధానంగా దోమలు, ఈగలు అభివృద్ధి చెందకుండా చూడాలని, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రం ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ రోజు వైద్య శిబిరంలో సుమారు 50 మంది రోగులకు పరీక్షలు జరిపి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఈఓ సూర్యప్రకాష్, పీఎచ్ఎస్ సుశీల, హెల్త్ అసిస్టెంట్ జి.రాము, ఏఎన్ఎంలు గంగుబాయి, ఆరాధన, ఆశా వర్కర్ సురేఖ పాల్గొన్నారు.

యువసేన యూత్ ఆధ్వర్యంలో సౌండ్ బాక్స్ అందజేత



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని దేగామ గ్రామానికి చెందిన యువసేన యూత్ సభ్యులు కలిసి వారి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం రూ.20వేలతో సౌండ్ బాక్స్‌ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, ఉపాధ్యాయులు, జగదీష్‌రెడ్డి, లింగన్న, ప్రతాప్‌సింగ్, సుభాష్, గణేష్, రేణుక, యువసేన యూత్ అధ్యక్షులు కొక్కుల ఉదయ్, యూత్ సభ్యులు నరేష్, గాంధీ, వెంకటేష్, ప్రశాంత్, తరుణ్, ఆక్షిత్, సాయి, శేఖర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల కేంద్రానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లబ్దిదారులకు అందజేశారు. బి.చంద్రయ్యకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.18వేల విలువ గల చెక్కును, అదేవిధంగా ఆర్.రాజుకు మంజూరైన రూ.60వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ ఉన్నారు.

108లో మహిళ ప్రసవం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని అద్మీయన్ గ్రామానికి చెందిన గర్భిణీ మెస్రం రాంబాయి పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రికి తరిలించారు. ఆస్పత్రిలో సిబ్బంది లేకపోవడంతో గర్భిణులను 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని రిమ్స్ తరలించే క్రమంలో మార్గమధ్యలో అడ బిడ్డను జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు పైలెట్ ఆత్రం నాందేవ్, ఈఎంటీ సంతోష్, ఆశా కార్యకర్త అనుసయా పేర్కొన్నారు. తల్లీ శిశువుకు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరిలించారు. ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడంతో ఆదివాసీ నాయకుడు చిన్ను ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆస్పత్రిలో వైద్యులను వైద్య సిబ్బందిని నియమించాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు.

డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-ముధోల్

ముధోల్‌లో నూతంగా ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను నియమించాలని ముధోల్ మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్ మంగళవారం హైదరాబాద్‌లోని విద్యాభవన్‌లో ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేనకు వినతిపత్రం అందజేశారు. ముధోల్‌లో గత 15 రోజుల నుంచి గ్రామాభివృద్ధి సంఘ సభ్యులు యువకులు, ఇతరుల ప్రోత్సహంతో అడ్మిషన్‌లు పెరిగాయని తెలియజేశారు. కళాశాల అభివృద్ధికి స్థానిక కమిటీ సభ్యుల పూర్తి సహకారం ఉంటుందని వివరించినట్టు తెలిపారు. డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులో లెక్చరర్ పోస్టులు కేటాయించాలని విన్నవించారు. కళాశాలలో తగు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. అధ్యాపక, సహాయ పోస్టుల మంజూరు గురించి, సానుకూలంగా కమిషనర్ స్పందించిన్నట్లు తెలిపారు.



బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-దహెగాం



మండల కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్ నాగేష్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు రాకేష్, సురేష్, అటెండర్ మంజులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. పనిచేసే చోట మంచి పేరు తెచ్చుకుంటే మండల వాసులు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో ఎంపీడీఓగా రాజేశ్వర్‌గౌడ్ సీనియర్ అసిస్టెంట్‌గా నాగేష్ సేవలు మర్చిపోలేనివన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఆత్మారాం, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

చుక్కల దుప్పిపై కుక్కల దాడి

నవతెలంగాణ-సిర్పూర్(టి)



సిర్పూర్ గ్రామ శివారు ప్రాంతంలో చుక్కల దుప్పి రావడంతో కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. సమాచారం తెలుసుకున్న సిర్పూర్ క్షేత్రాధికారి ఇక్బాల్ హుస్సేన్ సిబ్బందితో అక్కడి వెళ్లారు. దాన్ని చికిత్సలు అందించారు. క్షేత్రాధికారి వివరాల ప్రకారం చుక్కల దుప్పి సమీప రైల్వే ట్రాక్ దాటి గ్రామ శివారు ప్రాంతంలోకి వచ్చింది. అక్కడున్న కుక్కలు దుప్పి కాళ్లు, తొడపై దాడి చేశాయి. చికిత్స నిమిత్తం పశువైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం దాన్ని అటవీ ప్రాంతంలో వదిలివేయడానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలోనే చనిపోయిందని ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. చనిపోయిన చుక్కల దుప్పిని అటవీ క్షేత్ర కార్యాలయం ఆవరణలో ఖననం చేసినట్లు తెలిపారు. ఆయన వెంట డీఆర్‌ఓలు శ్రీధర్ చారి, ప్రవీణ్ కుమార్, ఎఫ్‌బీఓ హబీబ్, సిబ్బంది ఉన్నారు.

ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. రాష్ట్ర గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్యాధికారి తుకారాం భట్, డీఆర్డీఓ దత్తారంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ జిల్లాలో 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం నిర్వహించినట్టు తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా అంతర్గత రహదారులు, మురుగు కాలువలతో పాటు ప్రభుత్వ భవనాలు, మంచినీటి ట్యాంకులు, పాఠశాలలు శుభ్రం చేయడం, వ్యక్తిగత పరిశుభ్రత, నివాస ప్రాంతాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై మారుమూల ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై ఫిర్యాదు చేస్తాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్పీ



నవతెలంగాణ-సిర్పూర్(టి)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో మన బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని, మాజీ ప్రజప్రతినిధులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని డౌనాల ఏరియాలో రోడ్డు వేయకుండా ఎంబీ తయారు చేసుకుని సదర్ కాంట్రాక్టు బిల్లులు తీసుకున్నారని,రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేయాలి కానీ సదరు కాంట్రాక్టు గ్రామపంచాయతీ నిధులతో పల్లె ప్రకృతి వనం నిర్మించాడని, వాటికీ సంబంధించిన నిధులను ఇంతవరకు తిరిగి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంతో పాటు గ్రామపంచాయతీ స్థాయిలో జరిగిన అవినీతిపై సీఐడీ, సీబీఐకి ఫిర్యాదు చేస్తానని ఈ సందర్భంగా ఆర్ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావ్, కొండారామ్ ప్రసాద్, కాశీపక రాజు, మహిళా కన్వీనర్ లలిత అక్క, మండల కన్వీనర్ అసలాం, సీనియర్ నాయకులు మంగిలాల్, అనితా అక్క, నవీన్, కిర్మారే తరుణ్, గోపిగారు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కెరమెరి

నాటిన మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ అంజాద్ పాషా అన్నారు. మంగళవారం మండలంలోని బాబేఝరి, జోడేఘాట్ గ్రామపంచాయతీలో వనమహోత్సవంలో భాగంగా గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ మల్లయ్య, ఈసీ అబ్బా నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, గ్రామ పటేల్ పెందూర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

అటవీ అధికారుల శ్రమదానం



నవతెలంగాణ-సిర్పూర్(టి)

సిర్పూర్ రేంజ్ వేంపల్లి రైల్వే గేట్ సమీపంలో గల భీమన్న ఆలయం వద్ద అటవీ క్షేత్ర అధికారి ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా భీమన్న ఆలయం వద్ద ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సిబ్బందితో కలిసి తొలగించి ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంచేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం, ఆ ప్లాస్టిక్ వ్యర్థాల నుండి మానవులు, వన్యప్రాణులకు మూగజీవులకు, ఆరోగ్యానికి తీవ్రమైన పర్యావరణ ప్రమాదాన్ని కలిగిస్తాయన్నారు. నేల, నీరు, గాలిని కలుషితం చేస్తూ అత్యంత ప్రమాదకరంగా మారుతాయన్నారు. భూసారం పేరగకుండా ప్లాస్టిక్ అడ్డుపడుతుందని, క్లోరినేటెడ్ ప్లాస్టిక్‌తో మట్టిలో విష రసాయనాలు చేరుతాయని, ఇవి భూగర్భ జలాలలో కలిసి మానవాళికి ప్రాణకోటికి హాని కలగజేస్తాయన్నారు. ఆలయాన్ని సందర్శించే భక్తులు, సందర్శకులు, ప్లాస్టిక్ వాడటాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అడవులు, వన్యప్రాణులను రక్షించే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రవీణ్ కుమార్, శ్రీధర చారి, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు మోహన్ రావు, తులసి దాస్ నాయక్, తిరుపతి నాయక్, బీట్ అధికారులు, బేస్ క్యాంప్, ఎనిమల్ ట్రాకర్స్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణమాచారి



సిర్పూర్(టి) : ఎమ్మార్సీ కార్యాలయంలో ఉద్యోగికి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణమాచారి డిమండ్ చేశారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఉద్యోగి సామల ప్రకాష్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ సంస్థకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, అసెంబ్లీ ఎన్నికల సమయంలోని మ్యానిఫెస్టోలో పొందుపరిచిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.10 వేల వేతనం చెల్లిస్తామన్నది వెంటనే అమలులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, యూనియన్ జిల్లా కోశాదికారి రూప, మండల యూనియన్ కమిటీ సభ్యులు లక్ష్మీ, ఖమర్ బేగం, రేణుకా, నిలబాయి, రజిత, అరుణా, కార్మికులు పాల్గొన్నారు.

తిర్యాణి : ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులకు నెలనెలా జీతాలు చెల్లించాలని మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం నాయకురాలు లక్ష్మీ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ప్రతిరోజు విదార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా నెలకు రూ.తొమ్మిది వేల జీతం పెంచి నెలనెలా జీతాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం నాయకులు వి.ఊర్మిళ, ఎం.లక్ష్మీ, ఎన్.లక్ష్మీ, ఎం.సునీత, సుశీల, నీలాబాయి, మహుదుబాయి పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగాలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

దేశభక్తి ఉట్టిపడేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఏర్పాటు చేసి హర్ ఘర్ తిరంగాలో ప్రజలు భాగస్వాములు కావాలని మాజీ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసం వద్ద హర్ ఘర్ తిరంగాలో భాగంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులను వీరులని స్మరించుకొని దేశ ఐక్యత కోసం ప్రతీ ఇంటిపైన జెండా ఎగరవేయాలని అన్నారు. చిర్రకుంట గ్రామంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్ ర్యాలీ ప్రారంభించారు. జాతీయ జెండాలను చేతపట్టుకొని గ్రామంలో తిరుగుతూ దేశ భక్తి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి జయరాజ్, బీజేపీ నాయకులు రామాగౌడ్, అశోక్, సత్తన్న, సుంకరి పెంటయ్య, శరత్ పాల్గొన్నారు.



రెబ్బెన : భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



ఆసిఫాబాద్ : జాతీయ జెండాలతో నినాదాలు చేస్తున్న మాజీ జడ్పీటీసీ, బీజేపీ నాయకులు

రెబ్బెన : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పంద్రాగస్టున త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగర వేయ్యాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ కోరారు. మంగళవారం గోలేటిలోని ప్రధాన వీధుల్లో 150 అడుగుల జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులను వీరులని స్మరించుకొని దేశ ఐక్యత కోసం ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలన్నారు. బంగ్లాదేశ్‌లో అక్కడి ప్రభుత్వం హిందువులపై దాడులు మారణ హోమం, హత్యలు, అత్యాచారాలు ఆపి రక్షణ కల్పించాలన్నారు. కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్, సెయింట్ ఆగ్నిస్ విద్యార్థులు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై కృష్ణకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, హెచ్ఎంలు సంతోష్, రవితేజ, పీఈటీ భాస్కర్, ఉపాధ్యాయులు బాబు నాయక్, వేణు, మనోహర్, కవిత, పద్మావతి, స్నేహలత, సుమ, కుందారపు నరేష్ పాల్గొన్నారు.

రుణమాఫీ ఖాతాల్లో జమ చేయాలి

- లేని పక్షంలో ఆందోళనలు : కాంగ్రెస్ నాయకుడు అర్షద్

నవతెలంగాణ-బెజ్జూర్

కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీని రైతుల ఖాతాల్లో రెండు మూడు రోజుల్లో జమ చేయకపోతే బెజ్జూర్ సహకర సంఘం కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిర్పూర్ కాంగ్రెస్ నాయకులు అర్షద్ హుస్సేన్ హెచ్చరించారు. మంగళవారం బెజ్జూర్ సహకార సంఘం కార్యాలయం ముందు రుణమాఫీ రైతులతో కలిసి మాట్లాడారు. మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంలో ప్రభుత్వం 12 డిసెంబర్ 2018 నుండి 09 డిసెంబర్ 2023 మధ్య పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేసి నిధులు విడుదల చేస్తుంటే, సంఘం సీఈఓ రైతుల నుండి డాక్యుమెంట్ తీసుకొని రైతుల అకౌంట్‌లో రుణమాఫీ నగదు జమ చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు చేస్తున్నారని ఆరోపించారు. పంట రుణాలు తీసుకున్న రైతులకు అన్ని బ్యాంకులు ప్రభుత్వం నుండి రుణమాఫీ నిధులు మంజూరైన వెంటనే రైతుల అకౌంట్లో రెండు, మూడు రోజులలోనే జమ చేస్తున్న, మండల సహకార సంఘం కార్యాలయంలో రైతుల అకౌంట్‌లో రుణమాఫీ నిధులను జమ చేయకుండా రైతులకు తీవ్ర ఇబ్బందుల గురి చేసే రోజుల తరబడి రైతులను సహకార సంఘం కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారంటూ విమర్శించారు. రెండు, మూడు రోజుల్లో పంట రుణాలు తీసుకున్న రైతుల అకౌంట్‌లో రుణమాఫీ నిధులు జమ చేయకుంటే రుణమాఫీ రైతులతో పెద్ద ఎత్తున సహకార సంఘం కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. రుణమాఫీ రైతులకు వెంటనే అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు.



సహకార బ్యాంకు ఎదుట రైతులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు అర్షద్

గురుకులంలో స్కూల్, కాలేజ్ కౌన్సిల్ ఎన్నికలు



ఓటు హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పిటిజి గిరిజన గురుకులంలో స్కూల్, కాలేజ్ కౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిగా వ్యవహరించిన గురుకులం ప్రిన్సిపాల్ ప్రవీణ్ బాబు మాట్లాడుతూ గురుకులం ఆదేశానుసారం ఈ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించామన్నారు. ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 480 మంది విద్యార్థులు పాల్గొన్నారని, స్కూల్ పీపుల్ లీడర్‌గా 7 మంది పోటీ చేయగా సూరజ్ 114 ఓట్లతో గెలుపొందరని, కళాశాల పీపుల్ లీడల్ సీపీఎల్‌గా జంగు 51 ఓట్లతో గెలుపొందినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వివిధ క్యాటగిరీలలో లైబ్రరీ, స్పోర్ట్స్, ఫుడ్ తదితర విభాగాలలో ఎన్నికలు నిర్వహించామని, ఇందుకు మొత్తం 4 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసి నలుగురు పీఓలు, ఒక ఏపీఓ, ఇద్దరు ఓపీఓలను నియమించామనిమ వివరించారు. సాధారణ ఎన్నికల వాతావరణంలో ఈ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించినట్టు తెలిపారు. పిల్లలకు ఎన్నికలు ఎలా ఉంటాయనే విషయంతో పాటు ఏ విధంగా ఓటు వేయాలనే విషయాలను పూర్తిగా అర్థమయ్యే విధంగా ఎన్నికలు కొనసాగాయన్నారు. ఈ ఎన్నికలకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుడంతో పాటు అభినందించారు.

17న గోలేటిలో జిల్లా స్థాయి యోగా పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

కుమరం భీం-ఆసిఫాబాద్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న జిల్లాస్థాయి యోగ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్ కుమార్ తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు బోనఫైడ్, ఆధార్ కార్డుతో హాజరుకావాలన్నారు. రెబ్బెన మండలం గోలేటి సీఈఆర్ క్లబ్‌లో ఉదయం 7 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయని, ఈ పోటీలకు 9 నుంచి 18 సంవత్సరాల వయసు వరకు బాల బాలికల విభాగంలో సెలక్షన్స్ ఉంటాయని, ఇక్కడ ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఔత్సహిక విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. యోగ ద్వారా కలిగే లాభాలను తెలియజేయడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ కేసరి అలేఖ్య 8096923672 సంప్రదించాలన్నారు.

రికవరీ చేసిన సెల్ ఫోన్లు అప్పగింత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తమ మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకుని సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసిన కేసులకు సంబంధించి 30 రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌లను ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు, ఏఎస్పీ ప్రభాకర్ రావుతో కలిసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, దీనికోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సీఈఐఆర్.జీఓవీ.ఇన్(సీఈఐఆర్) అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన రూ.6 లక్షల విలువగల 30 మొబైల్ ఫోన్లను బాధితులకు అందించామన్నారు. 2024 సంవత్సరంలో మొత్తం పోగొట్టుకున్న 183 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు వివరించారు. తెలియని వ్యక్తుల వద్ద నుండి వచ్చిన మెసేజ్ లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. సెల్ ఫోన్‌లో రికవరీ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసినప్పుడు ఐఎమ్ఈఐ నెంబర్లను అప్లికేషన్‌లో నమోదు చేస్తే ఫోన్ ప్రస్తుత పరిస్థితి తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ రాణా ప్రతాప్, ఐటీ కోర్ సిబ్బంది శ్రీను, మారుతి, అఖిల పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలని వినతి



నవతెలంగాణ-దహెగాం

మండలంలోని ప్రధాన రోడ్లను మరమ్మతులు చేసి రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని మండల యువకులు కోరారు. మంగళవారం ఎంపీడీఓ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ మండల కేంద్రం నుండి ఏ రోడ్డు గుండా వెళ్లాలన్న పూర్తిగా గుంతల మయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి ఉండాల్సిన ప్రధాన రోడ్లే మోకాల్లోతు గుంతలు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రం నుండి కోత్మీర్ వరకు మండల కేంద్రం నుండి లగ్గం ఎక్స్ రోడ్ వరకు, మండల కేంద్రం నుండి కొంచవెల్లి వరకు రోడ్లకు పూర్తిస్థాయి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. అలాగే లో లెవెల్ వంతెనలను హై లెవెల్ వంతెనలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో పారిశుద్ధం పూర్తిగా లోపించిందని వెంటనే మురుగు గుంటలు లేకుండా బురద రోడ్లు లేకుండా పారిశుద్ధ చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే అభివృద్ధి పనులు చేపట్టకపోతే మండల యువత ఆధ్వర్యంలో ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యువకులు భీమనాథుల విగ్నేశ్వర్, శేఖర్, వినయ్, ప్రదీప్, గంగాధర్, రాకేష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో ఇటీవల విష జ్వరాలతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనప్ప, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట నాయకులున్నారు.

స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలి

- టీపీఆర్టీయూ అధ్యకుడు శ్యామ్ సుందర్



నవతెలంగాణ-కౌటాల

జీఓ 317 ద్వారా స్థానికత కొల్పయిన వారందరికి న్యాయం చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అన్నారు. తెలంగాణ సెక్రటరియట్‌లో 317జీఓపై వేసిన సబ్ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి కౌటాల ఎమ్మార్సీ ఆవరణలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ పీఆర్టీయూ అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ జీఓ 317 ద్వారా స్థానికత కోల్పోయిన అందరికీ న్యాయం చేయాలని, 2017 టీఆర్టీ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రకారం ఆసిఫాబాద్ జిల్లాలోనే పోస్టింగ్ తీసుకొని మళ్లీ ఇదే జిల్లాకు అలాట్ అయిన ఉపాధ్యాయులకి కూడా న్యాయం జరిగేలా చూసే బాధ్యత తమదన్నారు. 2017 టీఆర్టీలో ఎంపికై స్థానికేతర జిల్లాల్లో నియమితులైన ఉపాధ్యాయులను వారి ఐచ్చికాల మేరకు స్థానిక జిల్లాకు బదిలీ చేయాలని, స్థానికత కోల్పోయి, స్థానికేతర జిల్లాలో శాశ్వతంగా ఉండాల్సి వచ్చి మళ్ళీ నష్టపోతున్నారన్నారు. డీఎస్సీ లేదా ఒకే క్యాడర్‌లో ఉండి స్థానికత కోల్పోయిన ఇద్దరు టీచర్లలో ఒక సీనియర్ 317లో జిల్లా మారకపోడంతో సొంత జిల్లాకు రాలేకపోతున్నాడని తెలిపారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు సంఘం సభ్యత్వం తీసుకున్నారు.

హోంగార్డుకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మందమర్రి

అనారోగ్యంతో హోమ్‌గార్డు భార్య మృతి చెందడంతో తోటి హోమ్‌గార్డులు తమవంతుగా ఆర్థిక సాయం చేశారు. పట్టణానికి చెందిన హోమ్‌గార్డు ఎండీ రంజాన్ భార్య ఇటీవల గుండెపోటుతో మరణించింది. విషయం తెలుసుకున్న సర్కిల్ పరిధిలోని తోటి హోమ్‌రార్డులు మంగళవారం రూ.12500, ఎస్ఐ రాజశేఖర్ తమవంతు 25 కిలోల రైస్ బ్యాగ్‌ని బాధితుడికి అందచేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, హోమ్‌గార్డు దాసరి శ్రావణ్ కుమార్, దుమ్మటి రాజేష్, గంధం రమేష్, చంద్రమోహన్, టి రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మంచిర్యాల

4

బుధవారం | ఆగస్టు 14, 2024 | www.navatelangana.com

ఏడీఈ, ఏఈకి ఘన సన్మానం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

విద్యుత్ శాఖ లక్షెట్టిపేట సబ్ డివిజన్ పరిధిలో ఉత్తమ సేవకులుగా గుర్తింపు పొందిన ఏడీఈ ప్రభాకర్, ఏఈ గణేష్‌లను మంగళవారం కార్యాయంలో తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉత్తర విద్యుత్ పంపిణి సంస్థ పరిధిలో ఏడీఈ, ఎన్పీడీసీఎల్ పరిధిలో ఏఈ ఉత్తమ ఉద్యోగులుగా సంస్థ గుర్తించినట్లు సిబ్బంది తెలిపారు. వీరికి రెండవ సారి గుర్తింపు లభించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్‌పెక్టర్ దివాకర్, గౌస్, లక్ష్మణ్, లైన్‌మెన్లు వెంకటరెడ్డి, నాగన్న, మల్లేష్, చంద్రమౌళి, సత్యం, సతీష్, చందు, సందీప్ పాల్గొన్నారు.

అవయవదానంపై పోలీసుల విచారణ..?

నవతెలంగాణ-మంచిర్యాల

ఇటీవల జిల్లకు చెందిన ఒక యువకుడు రోడ్డు ఆక్సిడెంట్‌లో మరణించగా అతనికి సంబంధించిన అవయవాలు కుటుంబ సభ్యులు దానం చేశారు. అవయవదానం సమయంలో మధ్య వర్తులుగా ఉన్న కొందరు అంబులెన్స్ డ్రైవర్లకు డబ్బులు ముట్టినట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి విషయంపై మృతుడి భార్య మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన భర్తను కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్తూ ఉండగా నలుగురు వ్యక్తులు మార్గ మధ్యంలో అంబులెన్స్‌ను ఆపి మేము చెప్పిన హాస్పిటల్‌కు తీసుకెళ్ళాలని బలవంత పెట్టినట్లు ఫిర్యాదు లో పేర్కొంది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీసులు పలువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. కరీంనగర్‌లో బ్రెయిన్ డేడ్ అని రుజువు చేసిన ఆస్పత్రి సిబ్బంది, మంచిర్యాలకు చెందిన అంబులెన్స్ డ్రైవర్‌లకు పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టినట్లీ వస్తున్న వార్తల నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలో చర్చ కొనసాగుతోంది. ఇట్టి విషయంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారన చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

సమయపాలన పాటించి మెరుగైన విద్య అందించాలి



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని నాయకపుగూడ(ఎస్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో సమయ పాలన పాటించి మెరుగైన విద్యం అందించాలని ఆదివాసీ సేన నాయకులు కోరారు. గత నాలుగు రోజుల నుంచి పాఠశాల హెచ్ఎం, తల్లిదండ్రుల మధ్య సమయ పాలన, మెరుగైన విద్య అందించాలనే కోణంతో గ్రామస్తులు ప్రశ్నించగా ఈ విషయంపై ఆదివాసీ సంఘాల నాయకులు పాఠశాలను సందర్శించారు. అమాయక ఆదివాసులపై స్నేహ భావంతో ఉంటూ, విద్యార్థుల చదువు పై దృష్టి పెట్టాలని, ఇక ముందు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, లేకుంటే అన్ని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేనా గౌరవ అధ్యక్షుడు మడావి గంగారాం, ప్రధాన కార్యదర్శి సిడం గణపతి, ఉపాధ్యక్షుడు పెంద్రం ప్రభాకర్, కనక మాన్కు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన ఉండాలి

నవతెలంగాణ-జన్నారం



పంటలలో సస్య రక్షణ చర్యలపై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. వర్షాకాలంలో వేసిన పంటలలో సస్యరక్షణ చర్యలు, తెగుళ్ళ రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం పట్టణంలోని రైతు వేదికలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాదు నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పంటలలో ముందస్తు రక్షణ చర్యలు తీసుకుంటే తెగుళ్ల బాధ ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈఓ త్రిసంధ్య పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఉపరితల గనిలో పనిచేసి గుండెపోటుతో మరణించిన చంద్రమౌళి, బాదం రాయమల్లు కుటుంబ సభ్యులకు ఎస్ఎస్ఎఫ్ చెక్కులను రూ.59,100 మంగళవారం ఉపరితల గని మేనేజర్ బ్రహ్మాజీ రావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు అకాల మరణం పొందడం బాధాకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా వారు వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని వారి సేవలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబాలకు శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ యాజమాన్యం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం(ఏఐటీయూసీ) నాయకులు రాచర్ల చంద్ర మోహన్, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ నల్లపు సత్తయ్య, రక్షణాధికారి శ్రీనివాస్, అధికారుల సంఘం ప్రతినిధి కమ్రుద్దీన్, సంక్షేమ అధికారి బొంగోని శంకర్ పాల్గొన్నారు.

మూడో దశ ప్రవేశానికి గడువు పొడిగింపు

నవతెలంగాణ-జన్నారం

ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉన్న వివిధ కోర్సులలో మూడవ దశ ప్రవేశానికి ఈ నెల 17 వరకు గడువును పొడగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆసక్తి అర్హత గల విద్యార్థులు ప్రభుత్వ ఐటిఐ వెబ్‌సైట్‌లో నిజ ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రామదండు ఆధ్వర్యంలో చింతగూడలో ర్యాలీ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని చింతగూడలో రామదండు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా రామదండు సభ్యుల ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుంచి బస్టాండ్ వరకు, అటు శ్రీ మహాలక్ష్మి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులపై దాడులు చేయడం సరికాదని, ఆ దాడులను వెంటనే ఆపాలన్నారు. మండల మాజీ వైస్ ఎంపీపీ వినయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆరె జ్యోతి శిరీష్, నాయకులు బీర్పూర్ మల్లేష్, శ్రీనివాస్, వెంకటేష్, నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఏసీబీ తనిఖీలు



నవతెలంగాణ-వేమనపల్లి

మండల కేంద్రంలోని ప్రభుతత్వ ఉన్నత ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఏసీబీ అధికారులు తనిఖీ నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలోని రికార్డులు, బిల్లులు, స్టాక్, శానిటేషన్ విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, వంట సామాగ్రి తదితర అంశాలపై వివరాలు సేకరించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉంటున్నారు..? రికార్డుల్లో ఎంత మంది వివరాలు ఉన్నాయి..? ఆహార నాణ్యత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. రికార్డులు పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. టీచర్ల పని తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రమణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లపై రైడ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తనిఖీలో ఫుడ్ సేఫ్టీ, శానిటేషన్, తూనీకల కొలతల, ఆడిట్ శాఖల అధికారులు పాల్గొన్నట్టు తెలిపారు. ఫుడ్ మెనూ, వంట సరుకులు, భోజనం క్వాలిటీని ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలించారు. శానిటేషన్ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా ఉందని అన్నారు. మరుగుదొడ్లు విద్యార్థుల వాడుకునే స్థితిలో లేవని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు హాజరు శాతానికి వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. దీనిపై పూర్తి నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు కృష్ణకుమార్, కరుణాకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణతో కూడిన విధులు నిర్వర్తించాలి



నవతెలంగాణ-నస్పూర్

గనులలో పనిచేసే ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లు, అధికారులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు తప్పనిసరిగా రక్షణతో కూడిన విధులను నిర్వహించాలని డీఎంఎస్(ఎలక్ట్రికల్) బిస్వనాథ్ బెహరా అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి గెస్ట్ హౌస్ సీసీసీలోని కాన్ఫరెన్స్ హాలులో జీఎం బి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఎక్స్-అపరేటర్స్, ఓహెచ్ లైన్లలో భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెహరా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా వివిధ గనుల విభాగాలలో పనిచేస్తున్న తప్పనిసరిగా గతంలో జరిగిన ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గతంలో జరిగిన ప్రమాదాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రమాదాల నియంత్రణకు తగిన చర్యలు, ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు వెళుతుందని ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని ఉద్యోగులందరూ వారి యొక్క రక్షణ వ్యక్తిగత రక్షణ పనిముట్లను ధరిస్తూ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ గుప్తా, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ శ్రీ రఘుకుమార్, ఎస్ఓ టూ జీఎం సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఆర్పీ-1, 3 గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్, ఆర్కే-5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఏరియా వర్క్ షాప్ డీజీఎం రవీందర్, వృత్తి శిక్షణా కేంద్రం ఎస్ఓఎం కె రామారావు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

అసెంబ్లీ ఎన్నికల సమసయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ)ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయల ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం(సీఐటీయూ) మండల అధ్యక్ష, కార్యదర్శులు కాంతమ్మ, రబియా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ సంస్థకు అప్పగించాలనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కార్మికులకు ప్రతి నెల రూ.10 వేల వేతనం చెల్లించాలని అన్నారు. పెండింగ్ వేతనాలు, బిల్లులు, చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆగష్టు 21న ఛలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చెపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీకటి సత్తక్క, మల్లవ్వ, ఎల్లవ్వ, మల్లీశ్వరి, లక్ష్మి, రజిత, పోసవ్వ పాల్గొన్నారు.



ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పట్టణంలో హర్ ఘర్ తిరంగా



నవతెలంగాణ-లక్షెట్టిపేట

లక్షెట్టిపేట మున్సిపాలిటీలో బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని స్థానిక ఉత్కూర్ చౌరస్తాలోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు వీరమల్ల హరిగోపాలరావు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బుద్దే సిద్దార్థ, మండల అధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

జన్నారం : మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రజలు వారి ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ కోరారు. పంద్రాగస్టును పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మంగళవారం జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకుందామని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు, బీజేపీ జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, ఎస్టీ మొర్చ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా బద్రి నాయక్, మాజీ అధ్యక్షుడు గొలి చందు, ఎస్టీ మొర్చ మండల అధ్యక్షుడు బోడ తిరుపతి పాల్గొన్నారు.



నేడు మంచిర్యాల బంద్

నవతెలంగాణ-మంచిర్యాల

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలను ఖండిస్తూ బుధవారం తలపెట్టిన మంచిర్యాల పట్టణ బంధ్‌ను విజయవంతం చేయాలని హిందూ సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంద్ సందర్భంగా ఐబీ చౌరస్తా నుంచి జరిగే నిరసన ర్యాలీలో ప్రజలు పాల్గొనాలని ఐక్య వేదిక అధ్యక్షుడు డేగ రవీందర్, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్‌లు పిలుపునిచ్చారు.

ఏరియా ఉత్తమ ఉద్యోగులు

నవతెలంగాణ-మందమర్రి

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియా నుంచి 14 మంది ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో పొట్ట రాజ లింగయ్య హెడ్ ఓర్మెన్ శాంతిఖని ఉద్యోగి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరగబోయే సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో సంస్థ సీ అండ్ ఎండీ బలరాం చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోనున్నట్లు తెలిపారు.

సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-దండేపల్లి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శంకర్‌నగర్ యూపీహెచ్‌సీ ఆస్పత్రిలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తల సంఘం(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు సమ్మక్కను అసభ్య పదజాలంతో దూషించిన సూపర్‌వైజర్ మధుపై చర్యలు తీసుకోవాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేసి నిరవధిక సమ్మె చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో కూడా తాము విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నామని అయినప్పటికీ తమపై కనికరం లేకుండా కొందరు అధికారులు ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు అధికారిపై చర్యలు తీసుకునేంతవరకు విధులకు హాజరుకామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాళ్లవాగుపై బ్రిడ్జి నిర్మించాలి



నవతెలంగాణ-మందమర్రి

మండలంలోని ఊరు మందమర్రి మామిడిగూడెం పెద్ద ధర్మారం రాళ్లవాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్ మాట్లాడుతూ రెండు గ్రామాల మధ్య బ్రిడ్జి లేకపోవడంతో విద్యార్థులు, ఆస్పత్రికి వెళ్లలేక ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి వస్తే కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారు సానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఎండీ షరీఫా, పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-వేమనపల్లి



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డితో కలిసి మండలంలో పర్యటించారు. ఆయన ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం గొర్లపల్లి గ్రామపంచాయితీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, చౌక ధరల దుకాణం పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం పురుగుల మందుల దుకాణం తనిఖీ చేశారు. ధరల పట్టిక బోర్డుపై ఉంచాలని, రైతులు మందులు తీసుకున్నాక రసీదులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరన్న, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు మాక్ పోలింగ్



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రాముఖ్యతను అర్థమయ్యే విధంగా మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులు ఓటరుగా, అభ్యర్థులుగా మారి ప్రచారం నిర్వహించే విదానాన్ని వివరించారు. దీని ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగి ఉంటారని ఆ పాఠశా ప్రిన్సిపాల్ అశ్విని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ పీఈటీ రాజేందర్, అకాడమిక్ డీన్ శ్రీనివాస్, పీఈటీ కిషన్, అకౌంటెంట్ సురేష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జన్నారం

పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆధ్యక్షుడిగా లకావత్ శ్రీనివాస్(రెండ్లగూడ), ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ మధుకుమార్(వెంకటాపూర్), కోశాధికారి కె విశ్వశ్రీ(కవ్వాల్), ఉపధ్యక్షులు ఈ కరుణా(కామన్‌పల్లి), బి వరలక్ష్మి(లింగయ్యపల్లి), ఏ. జంగు(మురిమడుగు), జి శ్రీకాంత్(మల్యాల్), ఏ శ్రీ పాల్ (జన్నారం), ఎస్.సరిత(దేవునిగూడ), అసోసియేట్ అధ్యక్షుడిగా సిహెచ్ అంజన్న(హాస్టల్‌తండా), జాయింట్ సెక్రటరి ఎస్ రమేష్, సిహెచ్ సాగర్, ఎస్ సంతోష్, ఏ కళ్యాణి, ఆర్గనైజింగ్ సెక్రటరి జి వినోద్ కుమార్, ప్రచార కార్యదర్శి ఏ రమేష్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | 14 ఆగస్టు, 2024 | www.navatelangana.com

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-కౌటాల



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఐ ముత్యం రమేష్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా మొబైల్ ఫోన్లో మోసపూరితమైన లింకులు పంపిస్తున్నారని ఆ లింకులను ఓపెన్ చేస్తే నష్టపోయే అవకాశం ఉందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాటుపడవద్దని మాదక ద్రవ్యాలకు దూరం ఉండాలని విద్యార్థులకు సూచించాడు. 25 సంవత్సరాలు కష్టపడి చదివితే 75 సంవత్సరాలు జీవితాన్ని సాఫీగా గడపవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్ మధుకర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

వ్యక్తిగత కలహాలతో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్



వ్యక్తిగత కలహాలతో అన్నదమ్ముల మధ్య గొడవ జరిగి అన్నయ్య చనిపోయిన సంఘటన మండలంలోని మోతుగూడలో చోటు చేసుకుంది. ఆసిఫాబాద్ సీఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మోతుగూడ గ్రామంలోని ఆర్సిసి పైపుల ఫ్యాక్టరీలో బీహార్ రాష్ట్రానికి చెందిన సంజయ్ కుమార్, విజయ్ కుమార్ అన్నదమ్ములు లేబర్ పని చేస్తున్నారు. వారికి సోమవారం కూలీ డబ్బులు యజమాని ఇచ్చాడు. అదే రోజు రాత్రి అన్నదమ్ముల మధ్య డబ్బులు విషయంలో గొడవ జరిగింది. దీనితో తమ్ముడు అజయ్ అన్నయ్య సంజయ్ కుమార్‌ను కొట్టగా కిందపడి తనకు గాయమైంది. ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. కంపెనీ యజమాని వరప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆయుష్ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని చిర్రకుంట గ్రామంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వృద్ధాప్య వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ఉపయోగకరంగా ఉండే ఆయుష్ విధానాలతో జరియాట్రిక్స్ క్యాంపు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. డాక్టర్ శిల్ప మాట్లాడుతూ ఆయుష్ అనగా ఐదు సాంప్రదాయ వైద్య విధానాల సమాహారమని వాటిలో ఆయుర్వేదం, యోగా మరియు ప్రకృతి చికిత్స, యునాని, సిద్ధ, హోమియోపతి ఉంటాయన్నారు. వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్య విదానాల ద్వారా సులువైన చికిత్స అందచేయడం దీని ప్రత్యేకత అని తెలిపారు. వృద్ధులలో వ్యాధిని గుర్తించడం నివారించడం, చికిత్స చేయడం ఆరోగ్యాన్ని అందించడం దీని లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆయుష్ డీపీఎంయు సందీప్, ఫార్మసిస్ట్ గౌతమి, ఎస్ఎన్ఓ ఇందిర, శంకరయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వారం రోజులు వైద్య శిబిరం నిర్వహిస్తాం



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో విష జ్వరాలు అధికం కావడంతో వారం రోజులపాటు కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిహెచ్ఎన్ఓ రేణుక తెలిపారు. మంగళవారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరంలో 13 మందికి రక్త నమూనాలు సేకరించామన్నారు.మరో 20 మందికి రక్త నమూనాలు సేకరించి టి హబ్‌కు పంపించడం జరిగిందన్నారు. వ్యాధులు అదుపులోకి వచ్చేవరకు వైద్య శిబిరం కొనసాగిస్తామని, రోగులు ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. ఈ వైద్య శిబిరంలో విజయలక్ష్మి శైలేందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపెల్లి ఎంపీపీఎస్ విద్యార్థులకు మంగళవారం శ్రీ మిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొమ్ము లక్ష్మీనారాయణ, కాంప్లెక్ హెచ్ఎం అనురాధాబాయి, ఉపాధ్యాయులు శాంతికుమార్, పుష్పలత, సీఆర్‌పీ అర్జున్, పాఠశాల కమిటీ ఛైర్మన్ మల్లీశ్వరి, గ్రామ పెద్దలు డాక్టర్ ప్రవీణ్, శంకర్, మోహన్ పాల్గొన్నారు.

జీఎంను సన్మానించిన ఐఎన్‌టీయూసీ నాయకులు



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను ఐఎన్‌టీయూసీ నాయకులు సన్మానించారు. మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించి స్వాగతించారు. అనంతరం ఏరియాలోని సమస్యలు తెలియజేస్తు కార్మికులకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, కేంద్ర నాయకుడు సంగెం ప్రకాష్ రావు, ఏరియా కార్యదర్శి మాధవ కృష్ణ, మందనపు రామారావు, బుర శ్రీనివాస్, సంజీవ రెడ్డి, పార్వతి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజిగ్ కార్యదర్శి గోలెం గట్టయ్య, పిట్ కార్యదర్శి దుంద్ర రవికుమార్, తిరుపతి, అసిస్టెంట్ కార్యదర్శి కొవ్వూరు శ్రీకాంత్, నాయకులు రాంమోహన్, గుమస ప్రభాకర్, హుస్సేన్, అడిగొప్పుల స్వామి, మేకల స్వామి, ముద్దం మహేందర్, సదానందం పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ - వాంకిడి

మండలంలోని బంబారా బాలుర ఆశ్రమ పాఠశాలలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, యువత చెడు అలవాట్లకు ఆకర్షితులైతే కలిగే నష్టాలు, కుటుంబీకులకు కలిగే నష్టాలను వివరిస్తూ చెడు అలవాట్లకు విద్యార్థులు మొదటి నుండే దూరంగా ఉండాలని సూచించారు. మహిళలపై జరిగే నేరాలు, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన చట్టాల గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అర్థాంతరంగా ముగిసిన చర్చలు

- కొనసాగుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె
- విధుల్లో చేరిన మూడు విభాగాల కార్మికులు
- సమ్మెకు బీజేపీ సంఘీభావం



కార్మికులకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులు, సిబ్బంది చేపడుతున్న సమ్మె చర్చలు మంగళవారం అర్ధాంతరంగా ముగిశాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజయ్య, మాజీ మున్సిపల్ కమిషనర్ దస్తగిరి, పలువురు కౌన్సిలర్లు కార్మికులతో పాటు సిబ్బందితో చర్చలు జరిపారు. ఈ చర్చలు ఒక కొలిక్కి రాలేదు. తమకు మూడు నెలల వేతనాలు చెల్లిస్తూ, రూ. 60 లక్షల పీఎఫ్ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తున్న కార్మికులు మంగళవారం ఒక మెట్టు దిగి రూ. 30 లక్షల పీఎఫ్ ఖాతాలో జమ చేయడంతో పాటు తమకు మూడు నెలల వేతనాలకు అంగీకరించారు. కాని ఇందుకు కూడా కమిషనర్ అంగీకరించలేదు. పీఎఫ్ రూ. 30 లక్షలు ఖాతాలో జమ చేయాల్సిందేనని, కనీసం రెండు నెలల వేతనాలైనా తమకు చెల్లించాలని కార్మికులు కోరగా, ఇందుకు కూడా వారు అంగీకారం తెలుపకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. దీనితో 80 మంది కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు యదాతథంగా సమ్మె కొనసాగిస్తున్నారు. మంగళవారం నాటికి వీరి సమ్మె 20వ రోజుకు చేరుకుంది.

విధుల్లో చేరిన మూడు విభాగాల కార్మికులు

కాగా రూ. 30 లక్షల పీఎఫ్, ఒక నెల వేతనానికి అధికారులు, కౌన్సిలర్లు ముందుకు రాగా దీనికి ఎలక్ట్రిసిటీ, మంచినీటి సరఫరా, కార్యాలయం సిబ్బంది అంగీకారం తెలుపడంతో వారు అప్పటికప్పుడే విధుల్లో చేరారు. మంచినీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ విభాగాలు కలిపి సుమారు 35 మంది, కార్యాలయ సిబ్బంది 20 మంది వరకు ఉండగా, ఆటో ట్రాలీలు నడిపేవారు 13 మంది ఉన్నారు. వీరంతా సమ్మె విరమించి విధుల్లో చేరారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

కాగజ్‌నగర్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు భారతీయ జనతా పార్టీ మంగళవారం మద్దతు తెలిపింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు చేపడుతున్న సమ్మె శిబిరం వద్దకు వెళ్లి బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల వేతనాల నుండి కోత విధించిన మొత్తాన్ని ఈఎస్ఐ, పీఎఫ్ ఖాతాలో జమ చేయకపోవడం ఎవరి తప్పిదమని వారు ప్రశ్నించారు. ఆర్థిక భారమని చెపుతున్న అధికారులు, కౌన్సిల్ సభ్యులు కొత్తగా కార్మికులను ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క స్పందించి వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొంగ సత్యనారాయణ, చిత్తవేణి రాజేష్ యాదవ్, బండి శ్రీనివాస్, జాడి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను దరిచేరనీయకూడదు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థులు మాదకద్రవ్యాలను దరిచేరనీయవద్దని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అభివృద్ధి విద్యార్థి యువతపై ఆధారపడి ఉందని వీరిని నాశనం చేయడానికి కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం విద్యార్థులకు యువతకు డ్రగ్స్, గంజాయి, గుట్కాను అలవాటు చేసి వారి వ్యాపారాలను పెంచుకుంటున్నారన్నారు. వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. జిల్లాలో గంజాయి మొక్కలు ఆయా గ్రామాలలో నాటుతూ వాటిని విద్యార్థులకు, యువకులకు అలవాటు చేసే విధంగా స్మగ్లర్లు తయారవుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్



కాగజ్‌నగర్‌లో వినతిపత్రం ఇస్తున్న ఎండీఎం కార్మికులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో రాబోయే రోజులలో ఆందోళన తీవ్రతరం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ హెచ్చరించారు. సీఐటీయూ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కాగజ్‌నగర్‌లోని డీఆర్‌సీ ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ఎండీఎం కార్మికులకు రూ. 10 వేతనం చెల్లించాలని, పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ సంస్థలకు అప్పగించాలనే యోచనను కూడా రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించని పక్షంలో రాబోయే రోజులలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుష్ప, శ్యామల మిస్త్రీ, లక్ష్మీ, బైద్య, సంతోషి, శశికళ, అనసూర్య, భాగ్యలక్ష్మి జమున, కమల పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ చేయడం నేరం

- సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్

నవతెలంగాణ-రెబ్బెన

ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కన్వీనర్, సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చర్యలకు పాల్పడొద్దని, యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దని తెలిపారు. కళాశాల సిబ్బంది విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మొదటిసారి కళాశాలకు వచ్చిన సీనియర్ సివిల్ జడ్జిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ రాణి, న్యాయవాదులు శ్రీదేవి, వెంకటేశ్వర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సివిల్ జడ్జిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

భయాందోళన అవసరం లేదు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. కౌటాల మండలంలోని గుండాయిపేట గ్రామంలో చోటు చేసుకున్న మరణాల పట్ల సీజనల్ వ్యాధులు విజృంభించాయని వివిధ పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ప్రకటన విడుదల చేశారు. గుండాయిపేటలో ఈనెల 11 నుంచి ప్రత్యేక వైద్యం నిర్వహించి జ్వరం లక్షణాలు ఉన్నవారికి రోగ నిర్ధారణ పరీక్ష చేయడం జరుగుతుందని, 304 మందిని పరీక్షించి 80 రక్త నమూనాలను సేకరించి పరీక్షించగా డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్ నిర్ధారణ కాలేదని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులు నిరంతరాయంగా చేపట్టడం జరుగుతుందని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఫాగింగ్, డ్రై డే, క్లోరినేషన్, బ్లీచింగ్ ఇతర కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందన్నారు.16 నుండి వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 9381613858 నంబర్ ఏర్పాటు చేశామన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో అవసరమైన మందులు, సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు భయాందోళనలు చెందవద్దని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 48 మంది హాజరు కాగా ఇందులో 20 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో దశల వారీగా ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ అనిత దంపతులు తెలిపారు. ఇందులో కొత్తపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు రతన్ గైన్, కోశాధికారి రవి వర్మ అప్తామలజిస్ట్ వసీ, గోపి పాల్గొన్నారు.



హెచ్ఐవీ నివారణలో యువత భాగస్వాములు కావాలి

- జిల్లా వైద్యాధికారి తుకారాం భట్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హెచ్ఐవీ నివారణలో యువత భాగస్వాములు కావాలని ఆసిఫాబాద్ జిల్లా వైద్యాధికారి తుకారం భట్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ నివారణలో యువత భాగస్వాములు కావాలన్నారు. ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో గంగాధర్, హెచ్ఈఓ శ్యామ్‌లాల్, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.సుభాష్, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.సుభాష్, ఐసీటీసీ కౌన్సిలర్ సతీష్, ఎల్టీ రఫీఉద్దీన్, జీఎస్ఎమ్ లత, చేతన ఎన్‌జీఓ సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జూరు ఎస్ఐపై ఫిర్యాదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బెజ్జూరు ఎస్ఐ విక్రంపై మంగళవారం ఆ మండలం మర్తిడి గ్రామానికి చెందిన బడికల సంతోష్, అతని కుటుంబసభ్యులు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంతోష్, అతని కుటుంబసభ్యులు మాట్లాడుతూ మర్తిడి గ్రామానికి చెందిన బషరత్‌ఖాన్ ప్రోద్భలంతో ఎస్ఐ విక్రం ఏకపక్షంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. గత కొన్నేళ్ల నుండి తాము సాగు చేసుకుంటున్న భూమిలోని వరి పంటపై మర్తిడి గ్రామానికి చెందిన దుర్గం అమృత, దుర్గం హన్మంత్, సుందిల్ల తిరుపతి, చొప్పదండి మల్లయ్యలు గడ్డిమంది చల్లి నాశనం చేశారని, ఈ విషయమై ఈ నెల 12న బెజ్జూరు ఎస్ఐకి ఫిర్యాదు చేయగా నాకు న్యాయం చేయాల్సింది పోయి నన్నే ఇష్టం వచ్చిన బూతులతో కులం పేరుతో దూషించాడని తెలిపాడు. కులం పేరుతో దూషించిన ఎస్ఐ విక్రంతో పాటు పంట నాశనానికి కారకుడైన బషరత్‌ఖాన్, పంట నాశనం చేసిన నలుగురిపై చర్య తీసుకోవాలని డీఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు,. న్యాయం జరగని పక్షంలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టం చేశారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-వాంకిడి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. మండలంలోని తెగాపూర్, ఇందానీ గ్రామాల్లో మంగళవారం డ్రైడేను నిర్వహించారు. గ్రామాల్లో వైద్యసిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో ఇంటింటికి తిరుగుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అపరిశుభ్రత వాతావరణం కారణంగా దోమలు వృద్ధి చెంది ప్రబలే వ్యాధులపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, వీటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నిల్వ నీరు ఉన్న చోట, గుంతల్లో దోమలు మందు పిచికారి చేశారు. ప్రజలు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల వైద్యుల సూచనలు పాటించాలని హెచ్ఈఓ రవిదాస్ అన్నారు. కార్యక్రమంలో దినేష్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లో వికసించిన విద్య కుసుమాలు

నవతెలంగాణ-రెబ్బెన



మారుమూల గ్రామాల్లో విద్య కుసుమాను మెరుస్తున్నాయి. ఒక చిన్న గ్రామమైన అక్కడనుండి పోటీ పరీక్షల్లో రాణిస్తూ పలువురిని ఔరా అనిపిస్తున్నారు. రెబ్బెన మండలంలోని తుంగెడ గ్రామంలో మారుమూల ప్రాంతం. అక్కడి నుండి విద్యార్థులు పట్టుదలతో చదువుతూ రాష్ట్రంలోనే రెబ్బెన మండలంలోని తుంగెడ గ్రామానికి పేరు తీసుకొస్తూ కన్నవారి కలలకు బాసటగా నిలుస్తున్నారు. గతంలో సివిల్స్ ర్యాంక్ 410 ర్యాంకులు సాధించినా డోంగ్రి రేవయ్య వర్ధ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన దుర్గం రమేష్ సునీత దంపతుల కుమారుడు దుర్గం ప్రణం కుమార్ విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని గ్రామానికి వచ్చాడు. ఈ సందర్భంగా మంగళవారం డాక్టర్ దుర్గం ప్రనం కుమార్‌ని దొంగల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ అయిన బోర్ కొట్టే తిరుపతి, డోంగ్రి మల్లయ్య శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన తుంగెడ గ్రామానికకి పేరు తీసుకురడం ఎంతో అదృష్టమన్నారు. కన్నవారి కలలుగా బాసటగా నిలుస్తూ వారి కలలను నిజం చేస్తున్నారన్నారు.

నేడు విభజన గాయాల స్మారక దినం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆదేశానుసారం బుధవారం కాగజ్‌నగర్‌లో ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా విభజన గాయాల స్మారకదినం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు నివాసంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్ హాజరు కానున్నట్లు తెలిపారు.

స్వాతంత్య్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లు, శకటాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్వాతంత్య్ర సమరయోధులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు, జర్నలిస్టులు, విద్యార్థులు, ప్రజలకు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వికలాంగులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, టెంట్, కుర్చీలు వంటి ఏర్పాట్లను చేయాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



నవతెలంగాణ-లోకేశ్వరం

మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు రేగుంట రాజేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని రాజుర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అర్చన, చంద్రశేఖర్, శంకర్ సింగ్, మురళీ మనోహర్‌రెడ్డి, విజయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తుపదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సీనియర్ లెక్చరర్ గౌతం అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో మానసిక, శారీరక, సామాజిక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు, ఇందులో చిన్నయ్య వెంకటేశ్వర్లు, మహేందర్, సాయినాథ్, వినోద్, శ్రీధర్, విఠల్ పాల్గొన్నారు.

బీమాతో కుటుంబానికి ధీమా

ఇచ్చోడ : బీమాతోనే కుటుంబానికి ధీమా ఉంటుందని, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాజా మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, ఉపసర్పంచ్ శిరీష్‌రెడ్డి నిరుపేద ప్రజలకు వారి సొంత డబ్బుతో వ్యక్తి గత ప్రమాద బీమాను 300మంది వరకు చేయించారు. వారికి ఎమ్మెల్యే చేతుల మీద ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు మనకు చెప్పి రావని, ముందస్తుగా ప్రమాద బీమాను ప్రతి ఒక్కరూ చేసుకోవాలన్నారు. బీమాపై క్షేత్రా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రీతంరెడ్డి, శిరీష్‌రెడ్డి చేపట్టిన ఉచిత ఇన్సూరెన్స్ కార్యక్రమం చాల మంచి నిర్ణయమని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ముండే పాండు రంగ్, మండల కన్వీనర్ ఏనుగు కృష్ణా రెడ్డి, మెరాహజ్ అహ్మద్, బచ్చువార్ సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

● ఎమ్మెల్యే బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

విద్యార్థులు చదువుతో పాటు ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను, చదువు చెప్పిన గురువులను గౌరవించాలన్నారు. వివిధ రంగాలలో విద్యార్థులు రాణించినప్పుడే దేశం అభివృద్ధిలో ముందుకు పోతుందని అన్నారు. తమ విలువైన సమయాన్ని చదువు కోసం కేటాయించి ఉన్నత స్తాయికి చేసుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, తమపై ఎంతో నమ్మకంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద్, మాజిద్, చిన్నం సత్యం, నిమ్మల రమేష్, తోట సత్యం, జహీర్ అహ్మద్ పాల్గొన్నారు.

ఖాళీలను గుర్తించి నివేదిక పంపించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు నియమించడానికి ఖాళీలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం నివేదిక పంపించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఠాక్రే బాలచంద్ర, కుడాల రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ విషయమై డీఈఓ ప్రణీతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నియమకంలో గత నెలలో జరిగిన బదిలీల కౌన్సిలింగ్‌లో బదిలీ అయి రిలీవ్ కానీ ఉపాధ్యాయుల స్థానాలు ఖాళీలుగా గుర్తించి, వాటి స్థానాల్లో ఎకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించి, వారిని వెంటనే రిలీవ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆరే భాస్కర్, ప్రశాంత్ బోయర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

ఆదిలాబాద్ టౌన్ : కాంగ్రెస్ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో పలువురు చేరారు. మంగళవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో 8వ వార్డ్ కేఆర్కే కాలని నుంచి సీనియర్ నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి, ఎల్చల్‌వార్ సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ వార్డు అధ్యక్షుడు జాడే సిద్ధార్థ్, బీసీ అధ్యక్షుడు బాదం భూమన్న, వైస్ ప్రెసిడెంట్ కట్కం రవీందర్‌తో పాటు పలువురు కాలని వాసులు చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని జుమ్మేరాత్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జీవిత చరిత్ర మంగళవారం వ్యాసరచన పోటీలు, పదో తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కైలాస్ మాట్లాడారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) 89వ ఆవిర్భావ వేడుకలను ఆగస్టు నెల మొత్తం పురస్కరించుకొని ఈ వ్యాసరచన పోటీలు పెట్టడం జరుగుతుందన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం చిన్న వయస్సులోనే వీర మరణం పొందిన భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని అన్నారు. భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 89 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదాంకు ఈవీఎంల తరలింపు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

లోక్ సభకు సంబంధించి ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ ఈవీఎంలను ఆదిలాబాద్ శాంతినగర్‌లోని ప్రత్యేక గోదాముకు తరలించి భద్రపరిచారు. ఓట్ల లెక్కింపు అనంతరం స్థానిక టీటీడీసీలో ఈవీఎంలను భద్రపరిచారు. కాగా వాటిని మంగళవారం ప్రత్యేక గోదాముకు తరలించే ముందు ఆయా పార్టీల ఎజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌కు సీలు తీసి గోదాముకు తరలించాక వారి సమక్షంలో సీలు వేశారు. ఈ ప్రక్రియ కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సమక్షంలో కొనసాగించారు.

జాతీయ సమైఖ్యతను పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వాతంత్య్రం కోసం అమరులైన వారి త్యాగలను ప్రతి ఒక్కరికి తెలియజేయడంతో పాటు జాతీయ సమైఖ్యతను పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. రాష్ట్ర గీత ఏక్ సాత్‌లో భాగంగా మంగళవారం వినాయక్ చౌక్‌లో విద్యార్థులు, పార్టీ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతీయ జెండాలను చేత పట్టుకొని వినాయక్‌చౌక్ నుంచి నేతాజీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి శుద్ధి చేసి ఆయన సేవలను స్మరించారు. అనంతరం వినాయక్‌చౌక్‌లో సామూహికంగా జనగణమన గీతాన్ని పాడారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ దేశ సమైఖ్యతను పాడేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగానే దేశ స్వాతంత్య్రం కోసం అమరులైన వారి త్యాగలను స్మరించడంతో పాటు నేటి తరానికి తెలియజేయడానికి వారి విగ్రహాలను శుద్ధి చేస్తున్నామన్నారు. అదే విధంగా సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించడంతో జాతీయ భావం పెరుగుతుందన్నారు. బాధ్యత గల ప్రతి పౌరుడు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తమ ఇండ్లపై జాతీయ జెండాలను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆధినాథ్, లాలామున్న, ధోని జ్యోతి, వేదవ్యాస్, దినేష్ మటోలియ పాల్గొన్నారు.

స్వాతంత్య్ర వేడుకల్లో అంబేడ్కర్ ఫోటో పెట్టాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను పెట్టాలని దళిత సంఘాల నాయకులు కోరారు. మంగళవారం కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రం అందజేశారు. పంద్రా ఆగస్టు వేడుకల్లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో, అన్ని జిల్లాల్లోని అన్ని కార్యాలయాల్లో అంబేద్కర్ ఫొటోలు పెట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రజ్ఞ కుమార్, బాలశంకర్ కృష్ణ, దయానంద్ కాంబ్లె, ఉజ్వల దూడే. మాయావతి, అర్పత్ ఖాన్ పాల్గొన్నారు.

